స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Licenced to Post without Prepayment (PMG/VJ/PWPP/17/2009-11)

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు
జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
ఇంప్లాంటేషన్.
ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.
డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మెటిక్ డెంటల్ సర్జన్
ఫోన్ : 0861 - 2340032

# జమీన్‌రైతు

సంపుటి : 80 సంచిక : 31 17-7-2009 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

కేర్
సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయింబర్స్‌మెంట్) సదుపాయం కలదు.
డా॥ ఆలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300

# ఆంధ్రానేతలకు సోనియా నో ఎంట్రీ!

కాంగ్రెస్ అధినేత సోనియాగాంధీ గత రెండు నెలలుగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఒక్క నాయకుడినీ కలవక పోవడంపై రాజకీయవర్గాలలో తీవ్ర స్థాయి చర్చ నడుస్తున్నది. మే 16తేది ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత, ఈనాటి వరకు ఆమె వైఎస్, డిఎస్‌లకు మినహా, ఒక్క రాష్ట్ర కాంగ్రెస్ నేతకు కూడా దర్శన భాగ్యం కల్పించలేదు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర, సంస్కృతులకు పూర్తిగా భిన్నమైన వైఖరి ఇది.

రాష్ట్రం నుంచి ఢిల్లీ వెళ్లే కాంగ్రెస్ నేతలవరైనా పార్టీ అధ్యక్షురాలిని కలిసి, తమకు తోచిన మాటలు నాలుగు చెప్పి రావడం ఇందిరాగాంధీ హయాం నుంచి అమలులో వున్న ఆనవాయితీ. రాజీవ్ గాంధీ కూడా దీన్ని పాటించేవారు. ఎపి భవన్‌లో దిగి, సోనియాగాంధీ ఇంటికి ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ కావాలని అడిగితే, అడిగినవారి స్థాయి, విలువ గౌరవాలను బట్టి దర్శన భాగ్యం దొరుకుతుంది. ముఖ్యమైన వారికి అడిగిన రోజే అపాయింట్‌మెంట్ ఇస్తే, సాధారణ ఎమ్మెల్యేలు, మంత్రులు, జిల్లాస్థాయి నాయకులకు వీలునుబట్టి ఒకటి రెండు రోజులలో సోనియా దర్శనం కల్పిస్తూ వుంటారు. ఏదైనా అత్యవసర సమావేశాలు, ఇతరత్రా పార్టీ కార్యక్రమాలలో బిజీగా వుంటే తప్ప ఒకస్థాయి కల్గిన నాయకులకు అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా తిరస్కరించడం జరగదు. కానీ గత రెండు నెలలుగా ఎంత పెద్ద నాయకుడు కోరినా, 10 జనపథ్ గృహ ప్రవేశానికి అనుమతి లభించడం లేదు. నేరుగా నో ఎంట్రీ అని చెప్పకుండా, రోజుల తరబడి అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా, వేచి చూసి, చూసి విసుగు పుట్టి, అడిగినవారు వెనక్కు తిరిగి వెళ్లిపోయే పరిస్థితి కల్పిస్తున్నారు.

తొరవ 4వ పేజీలో

## కెవిపి దర్శనం చేసుకోని రాజు

రాష్ట్రంలో పనిచేసే ఏ ఐఎఎస్, ఐపిఎస్ అధికారి అయినా ముఖ్యమంత్రి సలహాదారుడు కెవిపి రామచంద్రరావు దర్శనం చేసుకోవడం ఒక తప్పనిసరి కర్తవ్యం. డిజిపి, చీఫ్ సెక్రటరీలు కూడా ఏదో ఒక సమయంలో, ఏదో ఒక సందర్భంలో ఆయన్ను కలిసి దండం పెట్టకుండా తప్పించుకోలేరు. ఎంత కొమ్ములు తిరిగిన అధికారి అయినా పోస్టింగ్ కావాలంటే, కెవిపి దయ చూరగొనాల్సిందే. కెవిపి ఆజ్ఞ లేకుండా సెక్రటరియేట్‌లో చీమ కూడా కుట్టదని ప్రతీతి. అయితే ఈ కట్టడిని ఏ మాత్రం పట్టించుకోని ఒకే ఒక అధికారిగా కొప్పోలు రాజు ఘనత సాధిస్తున్నాడు.



2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొప్పోలు రాజు ఒకసారి కూడా కెవిపి ఇంటికి లేదా ఆఫీసుకు వెళ్లలేదట. పోస్టింగ్ కోసం కానీ, ఫైల్ మీద చర్చకు కానీ వెళ్లలేదట. అట్లని ఆయన ప్రభుత్వ నిరాదరణకు గురై అనామక పోస్టులలో మ్రగ్గిపోవడం లేదు. అత్యంత కీలకమైన గ్రామీణాభివృద్ధి శాఖను సర్వస్వతంత్రంగా నిర్వహిస్తున్నాడు. రాష్ట్రంలో

తొరవ 16వ పేజీలో

కార్టూన్ స్నేక్



మనింట్లో ప్రతిరోజూ కందిపప్పు వండుతున్నామని తెలిసి.. ఇన్‌కంటాక్స్ వాళ్లొచ్చారు!

Conceptual Designs by
Anita Jain
Gemologist & Fashion Designer
PRESENTS
Diamonds & Heritage
Collection 2009
ఎగ్జిబిషన్ కమ్ సేల్
జులై 18, 19, 20 తేదీలలో
హోటల్ డి.ఆర్ ఉత్తమ, నెల్లూరు



నాజ్ డైమండ్స్, హెరిటేజ్, ఏన్షియంట్, డిజైనర్, విక్టోరియన్, కుచ్చా, బ్రైడల్, టెంపుల్, యాంటిక్, కుందన్ & సిగ్నేచర్ కలెక్షన్

నాజ్ డైమండ్స్ 5C'S అంటే కట్, కలర్, క్లారిటి, క్యారెట్ మరియు క్రెడిబులిటి కలిగినటువంటి IGI బెల్జియం గ్యారంటీ కార్డుతో అందివ్వబడుతుంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డిబియర్స్ (DTC Sight Holders) నుంచి నేరుగా దిగుమతి చేసుకోబడిన అంతర్జాతీయ స్థాయి నాణ్యత కలిగినటువంటి వజ్రాలు ఇండియన్ డైమండ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో డిప్లమా పొందిన నాజ్ డైరెక్టర్ అనితా జైన్ చే పరీక్షించబడి ఆ తరువాతనే ఆభరణములో పొదగబడుతుంది

॥ నాజ్ డైమండ్స్ 100% దోషము లేని వజ్రాలని నిరూపించబడినది. ॥

naj DIAMONDS
Conceptual Designs by Anita Jain

న్యూ ఆంధ్రా జ్యూయలరి
నెల్లూరు

"వరలక్ష్మీ పరిపూర్ణ మహిళకు బంగారు కుంకుమ భరిణ కానుక"



వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఈ ఎగ్జిబిషన్ జరుగు మూడు రోజుల సమయంలో కొనుగోలు చేసిన ప్రతి ఒక్కరికి వరలక్ష్మీ పరిపూర్ణ మహిళ లక్కీ కూపన్ ఇవ్వబడుతుంది. చివరి రోజు 20-7-09 సా॥ 8-00 గం॥లకు డ్రా తీయడం జరుగుతుంది. ఈ డ్రాలో గెలుపొందిన మహిళకు వరలక్ష్మీ పరిపూర్ణ మహిళగా పట్టు వస్త్రాలతో సత్కరించి బంగారు కుంకుమ భరిణను కానుకగా ఇవ్వబడుతుంది

మరెందుకు ఆలస్యం ఎగ్జిబిషన్‌ను వెంటనే సందర్శించండి.. వరలక్ష్మీ పరిపూర్ణ మహిళ మీరే కావచ్చు !!

Awards Indian Achievers Award for Quality Excellence on April 2007 at New Delhi, India.
Winner : International Achievers Award for Quality Excellence on October 2008 at Bangkok, Thailand.

For any Clarifications please Contact : 9849536923 or E-mail : anitajain@najjewellery.com

# జిల్లాలో పేదలకు భూపంపిణీ జరిగేనా?

> "పేదలకు మొదటి విడత భూ పంపిణీతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలచిన జిల్లాలో మలి విడత ఎకరా భూమిని కూడా పంపిణీ చేయలేదు."




కలెక్టరేట్‌లో పంపిణీ వూసే లేదు.



ఈ ప్రభుత్వ భూమిని ప్రజలకు ఎప్పుడు పంచుతారు?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి అధికారం చేపట్టిన తర్వాత బడుగు, బలహీనవర్గాల వారికి భూపంపిణీ చేయాలని నిర్ణయించింది. ఇందు కోసం ప్రభుత్వ మిగులు భూములు సేకరించాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. ప్రభుత్వం మిగులు భూములు పంపిణీ చేయకుంటే వామ పక్ష పార్టీలు భూ ఆక్రమణలు జరుపుతాయని హెచ్చరికలు వెళ్లాయి. దీంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వమే భూపంపిణీ చేస్తుందని ప్రకటన కూడా చేశారు.

నెల్లూరు జిల్లాలో జూన్ నెలలో భూపంపిణీకి శ్రీకారం చుట్టాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నా రెవిన్యూ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, ప్రజాప్రతినిధులు ఈ విషయం పట్ల పెద్దగా ఆసక్తి చూపకపోవడం కారణంగా భూపంపిణీ కార్యక్రమం వాయిదా పడింది. జిల్లావ్యాప్తంగా భూపంపిణీ చేసేందుకు ఎంతమంది లబ్దిదారులు అర్హులో కూడా ఇంత వరకు అధికారులు గుర్తించేందుకు కసరత్తు చేయలేదు. ముందుగా లబ్దిదారులను గుర్తించి, వారికి ఎన్ని ఎకరాల వ్యవసాయ భూములు అవసరం అవుతాయో నిర్ధారణ చేయాలి.

2004 సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత జిల్లాలో తొలిసారిగా అన్యాక్రాంతమైపోయిన ప్రభుత్వ అసైన్‌మెంటు, సిజెఎఫ్ఎస్ భూములను స్వాధీనం చేసుకొన్నారు. స్వాధీనం చేసుకొన్న భూములను అర్హులైన పేదలకు అప్పటి జిల్లా కలెక్టర్ బి.రాజశేఖర్ పంపిణీ చేయించారు. తొలి విడతలో దాదాపు జిల్లావ్యాప్తంగా 19వేల ఎకరాలను పంపిణీ చేశారు. ఆయన బదలీ అయిన తర్వాత ఆశించినమేర భూపంపిణీ కార్యక్రమం ముందుకు సాగలేదు.

ఐదు సంవత్సరాల తర్వాత జిల్లాలో తిరిగి భూపంపిణీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడంతో దళిత, బలహీనవర్గాల ప్రజలలో ఆశలు చిగురించాయి. తొలివిడత జిల్లాలో చేపట్టిన భూపంపిణీ కార్యక్రమానికి అనేక ఆటంకాలు ఎదురైనా కూడా జిల్లా రెవిన్యూ యంత్రాంగం వాటిని అధిగమించి భూములు పంచడం జరిగింది. 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములు భూస్వాముల ఆధీనంలో వుండిపోయాయి. ఆక్రమణకు గురైన భూముల రికార్డులు సైతం తారుమారయ్యాయి.

## ఐదేళ్ల క్రితం జిల్లాకు ప్రథమస్థానం

అప్పట్లో రెవిన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూపంపిణీ కార్యక్రమాన్ని ఒక సవాల్‌గా తీసుకొని అహర్నిశలు శ్రమించారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన భూ పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచి ప్రభుత్వం నుంచి అవార్డు కూడా అందుకుంది. ఆతర్వాత జిల్లా కలెక్టర్ బదలీ కావడంతో కార్యక్రమం మూలనపడిపోయింది. ప్రస్తుతం పేదలకు భూములు పంచాలని ప్రభుత్వం ప్రకటించినా కూడా జిల్లా యంత్రాంగం ఆ దిశగా చర్యలు మాత్రం చేపట్టడం లేదు.

జిల్లాలో కావలి, గూడూరు, నెల్లూరు డివిజన్లలో మొత్తం కలిపి ఇప్పటివరకు పదివేల ఎకరాల ప్రభుత్వ భూములు సేకరించినట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లాలో వ్యవసాయానికి అనువుగా వుండి భూస్వాములు, ధనవంతుల ఆక్రమణలో దాదాపు ఏడు వేల ఎకరాల ప్రభుత్వభూములు వున్నట్లు గతంలో వామపక్షాల నేతలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. ఆక్రమణదారుల నుంచి వీటిని స్వాధీనం చేసుకొని, అర్హులైన పేద ప్రజలకు పంపిణీ చేయాలని అనేకమార్లు జిల్లా అధికారులకు వినతిపత్రాలు సమర్పించి వున్నారు.

అయితే రెవిన్యూ అధికారులు మాత్రం ఆక్రమణకు గురైన భూముల గురించి అసలు పట్టించుకోవడం లేదు. ఎందుకంటే ప్రభుత్వ భూములు ఆక్రమించుకొన్న వారికి రాజకీయ పలుకుబడి వున్న కారణంగా ఎక్కడ చిక్కుల్లో పడతామోనని భయపడి వెనుకంజ వేస్తున్నారు. జిల్లా రెవిన్యూ అధికారులు అనుసరిస్తున్న వైఖరి కారణంగా ప్రభుత్వం ఆశించిన లక్ష్యం, సంకల్పం నెరవేరకుండా పోతున్నాయి. పేద ప్రజల స్థితిగతులు మెరుగుపడాలంటే అది భూమితోనే సాధ్యపడుతుంది. ఆర్థికంగా ఎంత చేయూతనిచ్చే పథకాలు అమలుచేసినా వాటివల్ల తాత్కాలిక ప్రయోజనం మాత్రమే వుంటుంది.

## గిరిజనులకు దక్కని భూములు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ, ఎస్టీలకు ప్రత్యేకంగా భూపంపిణీ చేయాలని ముందుగా సంకల్పించింది. ఇందులో భాగంగా ముందుగా జిల్లాలోని గిరిజనులకు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటిడిఏ) ద్వారా భూములు కేటాయించాలని ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగింది. జిల్లావ్యాప్తంగా 250 మంది లబ్దిదారులకు దాదాపు 480 ఎకరాలు పంపిణీ చేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

గిరిజనులను గుర్తించడంలో అధికారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. నిజమైన అర్హులకు బదులు అనర్హులను గుర్తించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. భూములు కేటాయించడంతోపాటు భూములకు సంబంధించిన పట్టాదారు పాస్‌బుక్‌లు, ప్లాన్, ఇతర రికార్డులు అందజేసే విధంగా ఈ దఫా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే అధికారులు మాత్రం కొద్దిమందికి మాత్రమే రికార్డులను అందజేసి మిగిలిన వారికి అందించకుండా చేతులు దులిపేసుకొన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొన్న కొంతమంది దళారీలు భూమి రికార్డులు అందజేసేందుకు రంగప్రవేశం చేస్తున్నారు.

పాస్‌బుక్‌ల కోసం లబ్దిదారుల నుంచి కొంత నగదు వసూలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. ఈ విషయంలో ఐటిడిఏ కార్యాలయ అధికారులకు ప్రమేయం వున్నప్పటికీ ఎవరూ పట్టించుకోవడంలేదని గిరిజనులు వాపోతున్నారు. జిల్లా కేంద్రంలో ఐటిడిఏ కార్యాలయాన్ని ప్రారంభించి దాదాపు ఏడు సంవత్సరాలు కావస్తుంది. గిరిజనుల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేసినా ఆర్థికంగా వారు ఎటువంటి అభివృద్ధి చెందలేకపోయారు. వ్యవసాయ భూములు కేటాయించి వీటి సాగు ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలన్న ప్రభుత్వ లక్ష్యానికి ఆదిలోనే తూట్లుపడుతున్నాయి.

అధికారులు, ప్రజాప్రతినిధుల వైఖరి కారణంగా ప్రభుత్వ భూములు పంపిణీకి నోచుకోలేక పోతున్నాయి. సంవత్సరాల తరబడి ధనవంతుల ఆధీనంలో వున్న భూముల్ని స్వాధీనం చేసుకోలేక పోతుంది ప్రభుత్వం. జిల్లాలోని బడాబడా నేతల చేతిలో వేల ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. గూడూరు డివిజన్‌లోని ఈ భూముల భాగోతం గూర్చి అధికారులందరికీ తెలుసు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే పోలీసు కేసులు నమోదు చేస్తున్నారు. కాని అధికారులు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తే జిల్లాలో తక్షణం భూ పంపిణీ చేయవచ్చు.

### సర్వే చేయిస్తున్నాం!



జిల్లాలో భూ పంపిణీకి సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించేందుకు సర్వే చేయిస్తున్నాం. ప్రభుత్వం నుంచి కూడా భూ పంపిణీ కార్యక్రమం ఎప్పుడు చేపట్టాలనే దానిపై ఉత్తర్వులు అందలేదు. భూములు సర్వే చేయించడంతోపాటు లబ్దిదారులను కూడా గుర్తించమని మండల రెవిన్యూ అధికారులను ఆదేశించడం జరిగింది.

**జయరామయ్య, జిల్లా రెవిన్యూ అధికారి.**

# నిమ్మసాగుపై అనాసక్తి!

నిన్నమొన్నటి వరకు రైతులను ఆర్థికగా ఆదుకొన్న నిమ్మ తోటలు గిట్టుబాటు ధరలేక వంట చెరకుగా మారిపోయాయి. 20 సంవత్సరాల క్రితం వరకు నిమ్మ తోటలు అధిక విస్తీర్ణంలో సాగుచేసేవారు. మనుబోలు మండలం

### గిట్టుబాటు ధరలేవి?

అక్కంపేట, వీరంపల్లి, వడ్లపూడి, గొట్లపాళెం, గూడూరు డివిజన్‌లోని పలు ప్రాంతాలలో పండిన నిమ్మకాయలు ఢిల్లీ, హౌరా, పూరీ, లక్నో నగరాలకు ఎగుమతి అవుతుండేవి. ప్రస్తుతం ఎకరా సాగుకు 20వేల రూపాయలు ఖర్చు పెట్టినా అందులో నాలుగోవంతు కూడా ఆదాయం రాకపోవడంతో నిమ్మ సాగుపై రైతులు అనాసక్తి చూపుతు

తొరవ 14వ పేజీలో



వేమాలశెట్టి బావి సత్రం స్థలాన్ని ఆర్యవైశ్యులకు అప్పగించాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నెల్లూరు నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులు.

# ఎర్రచందనం స్మగ్లింగ్!

ఎర్రచందనం అక్రమ రవాణా నిరాటంకంగా సాగిపోతుంది. ఎన్ని నిఘాలు పెట్టినా, ఎన్ని తనిఖీలు చేస్తున్నా స్మగ్లర్లు తమ పని తాము చేసుకొని పోతూనే వున్నారు. దీనికి కారణం అధికారుల్లో చిత్తశుద్ధి కొర

### చోద్యం చూస్తున్న అటవీశాఖాధికారులు

వడడం. సమాచారం వస్తే తప్ప తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. అడ్డుకోవాల్సిన అధికారులు మిన్నకుండిపోతుండడంతో చందనం సరిహద్దులు దాటిపోతుంది. అక్రమ రవాణాకు చెక్ పెట్టాలన్న ఉద్దేశ్యంతో పొదలకూరులో వున్న అటవీశాఖ కార్యాలయాన్ని రాపూరుకు తరలించారు. ప్రత్యేక శిక్షణ తీసుకొన్న సిబ్బందిని నియమించినా ప్రయో

తొరవ 14వ పేజీలో

# విద్యుత్ కేంద్ర నిర్మాణాన్ని అడ్డుకొన్న జనం!

ముత్తుకూరు మండలంలో ఏర్పాటవుతున్న ఎపి జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రం పనులను నేలటూరు పంచాయితీలోని నక్కలమిట్ట గ్రామస్థులు అడ్డుకొన్నారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం నక్కలమిట్ట గ్రామాన్ని తరలింపు గ్రామంగా గుర్తించిన అధికారులు, దానికి తగినట్లు పునరావాస ఏర్పాట్లు చేయకపోవడంతో స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో పనులు చేపడుతుండడంతో వాహనాల రాకపోకల కారణంగా ఇళ్లు దుమ్ముకొట్టుకొని పోతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. తమకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పనులు చేపట్టడం ఎంత

### పునరావాసం కల్పించాకే పనులు చేపట్టమని డిమాండ్!

వరకు సమంజసమని వారు అధికారులను నిలదీస్తున్నారు. మరోవైపు భూములకు పరిహారం అందజేయాలని నిర్వాసితులు కోరుతున్నారు. ప్యాకేజీలు, పరిహారం వంటివి అందజేయకుండానే జెన్‌కో పనులు చేయడాన్ని సహించలేని గ్రామస్తులు అడ్డుకొన్నారు.

### కోడూరు - ఈదూరు చెరువుకు మహర్దశ!

ఆక్రమణల బారినపడి రైతులకు గుదిబండగా మారిన కోడూరు - ఈదూరు జాయింట్ చెరువుకు మహర్దశ పట్టింది. దీనిని 5.34 కోట్లతో ఆధు

తొరవ 14వ పేజీలో




నెల్లూరు సిపిఎం ఆఫీసులో జరిగిన ఎస్ఎఫ్ఐ ప్లీనరీలో మాట్లాడుతున్న ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు మిరియం వెంకటేశ్వర్లు.



నెల్లూరు పోలీస్ పెరేడ్‌గ్రౌండ్‌లో జరుగుతున్న కానిస్టేబుల్ సెలక్షన్స్.

# ఇఫ్కో భూసార పరీక్షలు!

దగదర్తి - రాచర్లపాడు, కావలి కాలువ పరిధిలోని లక్ష ఎకరాల భూమిలో ఇఫ్కో సంస్థ భూసార పరీక్షలు చేపట్టింది. రైతులకు ప్రయోజనం కల్గించేందుకు వీటిని నిర్వహిస్తున్నట్లు అధికారులు చెప్పున్నారు. జిల్లా రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో దగదర్తి మండలం ఊచగుంటపాళెం నుంచి పరీక్షలను ఇఫ్కో అధికారులు ప్రారంభించారు. మరమ్మత్తుల కార ణంగా కావలి కాలువకు ప్రస్తుత ఎడ గారులో నీరు ఇవ్వడం లేదు. దీంతో భూసార పరీక్షలకు అనువైన కాలంగా భావించిన అధికారులు అందుకు సమా యత్తం అయ్యారు. మట్టి నమూనాలను

### దగదర్తి భూములు బ్రహ్మాండం

సేకరించి అక్కడే వున్న సంచార ప్రయోగశాలకు పంపారు. గంట వ్యవధిలోనే ఫలితాలను రైతులకు అందజేశారు. భూమి స్వభావంలోని ఆమ్ల, క్షార గుణాలను గుర్తించే పరీక్ష నిర్వహించిన వీరు ఈ ప్రాంతంలో భూమి సారవంతంగా వుందని చెప్పి, భూమి రసాయన స్థితిని తెలిపే పత్రాలను రైతులకు అందజేశారు.



నెల్లూరు ఎమ్మార్వో కార్యాలయం వద్ద పట్టాలు పంపిణీ చేస్తున్న నెల్లూరు సిటీ ఎమ్మెల్యే శ్రీధరకృష్ణారెడ్డి. ప్రక్కన రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి, మేయర్ భానుశ్రీ తదితరులు.

# దుత్తలూరులో సాగు సందేహమే?

మెట్ట ప్రాంతమైన దుత్తలూరు మండలంలోని రైతాంగానికి సాగునీటి వనరులైన చెరువులు అధ్వాన్నంగా వుండడంతో చెరువుల క్రింద సాగు ప్రశ్నార్థకం అవుతోంది. కట్టల రివిట్‌మెంట్‌లు దెబ్బతిని, కాలవలకు సైడు గోడలు కూలిపోయే స్థితిలో వున్నాయి. తూములు శిథిలావస్థకు చేరడంతో నీరు వృధాగా పోతుంది. మండలంలో నీటిపారుదల క్రింద 40కు పైగా చిన్నా, పెద్దా చెరువులు వున్నాయి. వీటిలో 25 చెరువులు మరమ్మత్తులకు గురై వున్నాయి. దీంతో ఏడాదికేడాదికి ఆయకట్టు విస్తీర్ణం తగ్గుతోంది. నర్రవాడ గ్రామంలోని పెద్ద చెరువుకు గండిపడి

### మరమ్మత్తులకు నోచుకోని చెరువులు

నీరంతా వృధాగా పోతుండడంతో చుక్క నీరు లేకుండా పోయింది. గండిపడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా పూడ్చడంలేదని రైతులు వాపోతున్నారు. కొత్తపేటలోని చెరువుకు గండిపడి నీరు వృధాగా పోతుంది. వెంకన్నపాళెం చెరువుకు తేలికపాటి వర్షానికే గండ్లు పడు

తొరవ 14వ పేజీలో




ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా టౌన్‌హాల్‌లో జరిగిన సభలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రామ్‌గోపాల్.

# నాయుడుపేట సంఘ బంధంలో స్వాహా!

## దాచిపెడుతున్న అధికారులు

నాయుడుపేట సంఘబంధంలో నాలుగు లక్షల రూపాయలు గోల్మాల్ జరిగిన విషయం వెలుగుచూసినా అధికారులు రాజీయత్నాలు చేస్తుండడం విమర్శలకు తావిస్తోంది. సంఘబంధం అధ్యక్షురాలు పి.భవాని షుమారు నాలుగు లక్షల రూపాయలు దిగమింగినట్లు సమాచారం. ఈ విషయం మూడు నెలల క్రిందటే బయటపడినా ఇందిర క్రాంతి, హౌసింగ్ సిబ్బంది గోప్యంగా వుంచి రాజీయత్నాలు చేయడం బట్టబయలైంది. అధ్యక్షురాలైన భవాని సంఘమిత్ర సామాజిక పెట్టుబడి నిధులు సిఐఎఫ్ నుంచి 1,84,439 రూపాయలు, పక్కా గృహాలకు సంబంధించి 1,32,000 రూపాయలు, పావలా వడ్డీ నిధులు 64,250 లబ్దిదారులకు అందజేయకుండా స్వాహా చేసింది. పక్కాగృహాల నిర్మాణానికి నిధులు అందకపోవడంతో లబ్దిదారులు ప్రభ, సాయిలక్ష్మి, పర్వీన్‌లు అధికారులకు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటపడింది. తమకు రావాల్సిన నగదు బ్యాంకులో జమ అయినప్పటికీ అందలేదని చెప్పడంతో అధికారులు ఆలస్యంగా మేల్కొనడంతో గోల్మాల్ తెలిసి వచ్చింది. ఇంతజరిగినా ఐకెపి, హౌసింగ్ అధికారులు నిందితురాలుతో రాజీ జరిపి జూలై 5వ తేది 1,84,439 రూపాయలకు ప్రామిసరీ నోటు, 1.30 లక్షలకు తెల్లకాగితాలపై సంతకం పెట్టించుకొన్నారట. లక్షలు మింగిన భవాని మాత్రం తప్పు తనది మాత్రమే కాదని హౌసింగ్ సిబ్బందికి ఇందులో వాటావుందని చెప్పింది.

### బ్లాక్ మార్కెట్‌కు నీలి కిరోసిన్!

చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందాల్సిన నీలి కిరోసిన్ యదేచ్ఛగా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నా ఒక్క అధికారి పట్టించుకోకపోవడంతో నాయుడుపేట ఈ అక్రమాలకు కేంద్ర బిందువైంది. పేటలోని పలు చౌకదుకాణాలకు సరఫరా అయ్యే నీలి కిరోసిన్‌ను కొంత మంది డీలర్లు సిండికేట్‌గా ఏర్పడి బ్లాక్ మార్కెట్‌కు తరలించి వేస్తున్నారు. పట్టణంలోని బేరిపేటలోగల రేషన్‌షాపు నుంచి ప్రతి నెల క్యాన్లలో కిరోసిన్ తరలిపోతున్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నీలి కిరోసిన్‌ను నెల్లూరుకు తరలించి అధికమొత్తంలో రేషన్‌షాపు డీలర్లు సొమ్ము చేసుకొంటున్నట్లు తెలుస్తున్నది. స్థానికంగా నివాసం వుంటూ వడ్డీ వ్యాపారం చేసే మహిళ దీనికి కీలకమట. ఆమె ఈ కిరోసిన్‌ను బయట ప్రాంతాలకు తరలించి అధిక రేట్లకు అమ్మిపెడుతుందట. ఇటీవల ఒక రిక్షాలో 70 లీటర్లకుపైగా కిరోసిన్‌ను తరలిస్తుండగా ప్రజల కంటపడింది. దీనిపై రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. నాయుడుపేటలో రేషన్ డీలర్లు విచ్చలవిడిగా వ్యవహరిస్తుండడంతో కార్డుదారులకు కిరోసిన్ అందడం లేదు.

### శిథిలావస్థలో వరిగొండ పిహెచ్‌సి!

నిరుపేదలకు ఎంతో మెరుగైన వైద్య చికిత్సలు అందించిన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నేడు శిథిలావస్థకు చేరుకొంది. కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయడంలో జిల్లాలోనే ప్రథమంగా నిలచిన ఈ ఆస్పత్రి ఇప్పుడు కూలిపోయే స్థితిలో వుంది. తోటపల్లి గూడూరు మండలం వరిగొండ గ్రామంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దుస్థితి ఇది. చాలాకాలం క్రిందట ఇక్కడ ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలంలోని 22 పంచాయి

తరువాయి 14వ పేజీలో

# యునాని వైద్యం చేయరేమి?

బుచ్చిరెడ్డిపాళెంలోని యునాని వైద్యశాల తగిన గుర్తింపు, ప్రోత్సాహం లేక ఉనికి కోల్పోతూ మూతపడే స్థితికి చేరుకొన్నది. 1976 ప్రాంతంలో ఏర్పాటైన ఈ వైద్యశాల నేడు కనుమరుగు కానుంది. ప్రజలకు సరైన అవగాహన

**బుచ్చిలో పేరుకే ఈ వైద్యశాల**

లేకపోవడంతోపాటు, ఆస్పత్రి సిబ్బంది విధులకు డుమ్మా కొడుతుండడంతో రోగులకు వైద్యసేవలు అందడం లేదు. బుచ్చితోపాటు జిల్లాలోని ఉదయగిరి, కావలి, నెల్లూరు, రాపూరులలో మాత్రమే యునాని వైద్యశాలలు వున్నాయి. వీటిలో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ఇక్కడికి వస్తున్న అరకొర రోగులు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది. బుచ్చిరెడ్డిపాళెంలోని యునాని వైద్యశాలను మొదట ముంబాయి రోడ్డుపై ప్రారంభించారు. తర్వాత అక్కడి నుంచి రేబాల గ్రామానికి తరలించారు. అక్కడ నుంచి బుచ్చి ప్రభుత్వ వైద్యశాలలో ఏర్పాటు చేశారు. వైద్యశాల పట్ల అవగాహన లేకపోవడానికి తోడు వైద్యులు ఆ పరిసరాల్లో కన్పించకపోవడం గమనార్హం. వారం రోజుల నుంచి ఆస్పత్రి తెరవడం కూడా లేదు. అధికారులు యునాని వైద్యశాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేందుకు చర్యలు చేపట్టాల్సి వుంది.


సంస్మృతి



మా ఇంటి దివ్యజ్యోతి, మా ఆత్మబంధువు,
పేద ప్రజల జీవనజ్యోతి, ఈనాటి మా అభివృద్ధికి కారకుడు

కె.వి.ఆర్.
కలవకూరి వెంకటరెడ్డి గారి
34వ వర్ధంతి
(20.07.2009తేది)
సందర్భంగా వారి పవిత్ర ఆత్మకు
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

కె.వి.ఆర్. బ్రదర్స్ & సన్స్

కీ॥శే॥ కలవకూరు వెంకటరెడ్డి గారు






# ఎక్సైజ్ x సివిల్ పోలీసులు!

నెల్లూరు నగరంలో రాత్రి 11 గంటలకు మద్యం వ్యాపారాన్ని నిలిపివేస్తేగానీ శాంతి భద్రతల పరిస్థితులు అదుపులోనికి రావని సివిల్ పోలీసులు గుంటూరు రేంజ్ ఐజి దృష్టికి తీసుకవెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. నగరంలో ఇటీవల వరుసగా అత్యాచారాలు, హత్యలు, కొట్లాటలు పెరగడంపై ఇన్‌ఛార్జ్ ఐజి రాజేంద్రనాథ్‌రెడ్డి నెల్లూరు పోలీసులపై మండిపడ్డారు. దీంతో గుక్కతిప్పు కోలేకపోయిన జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఎక్సైజ్ శాఖ వైఖరే అన్నింటికీ కారణమని ఐజి వద్ద ఏకరవు పెట్టారట. నెల్లూరులో వందకు పైగా మద్యం షాపులు, బార్లు నడుస్తున్నాయి. కొన్ని బ్రాందీషాపులను 24 గంటలపాటు తెరచి వుంటున్నారు. బార్ల పరిస్థితి అదే విధంగా వుంది. వాస్తవా

**వేళదాటి తెరచి వుంచుతున్న బ్రాందీ షాపులపై తకరాదు!**

నికి మద్యం షాపులను ఉదయం 11 గంటలకు తెరచి రాత్రి 10.30 గంటలకు మూయాలి. బార్లు అయితే రాత్రి 11.30 గంటలకు మూయాలి. ఆత్మకూరు, మద్రాస్ బస్టాండ్, వెంకటరమణ సినీ థియేటర్ సెంటర్, కరంటాఫీసు, ఉమ్మారెడ్డిగుంట, మినీబైపాసు రోడ్డు, జొన్నవాడరేవు వద్ద వున్న మద్యం షాపులు 24 గంటలు తెరచి వుంటున్న విషయం తెలిసినా ఎక్సైజ్ అధికారులు పట్టీపట్టనట్లు వున్నారని సివిల్ పోలీసుల వాదన. సివిల్ పోలీసులు బ్రాందీషాపుల వద్ద నెల మామూళ్లు తీసుకొంటున్నారని ఎక్సైజ్ పోలీసులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల వద్దకు చేరిన ఈ పంచాయితీని వారెలా పరిష్కరిస్తారో వేచి చూడాల్సిందే.

## మద్యం మత్తులో పహారా సాధ్యమా?




నెల్లూరు నగరంలో రాత్రిపూట గస్తీ తిరిగే పోలీసుల్లో 50 శాతం మంది పీకలదాకా మద్యం సేవించి డ్యూటీ చేస్తున్నారు. వీరిలో ఎస్ఐలు మొదలుకొని హోమ్‌గార్డుల వరకు వున్నారు. రాత్రి పది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు పోలీసులు గస్తీ తిరగాలి. అయితే నైటుబీటులో వుండే పోలీసులు వారు గస్తీ తిరిగే ప్రాంతంలోని ఏదైనా బ్రాందీ షాపు ముందు పెట్రోలింగ్ జీపును ఆపుతారు. షాపుల యజమానులు వీరు అడిగినంత మద్యం ఇస్తారు. దారిలోనే ఏదైనా నాన్‌వెజ్ హోటల్‌కు వెళ్లి బిర్యాని పొట్లాలు కట్టించుకొని కూల్‌డ్రింక్ బాటిల్స్‌లో మద్యం కలుపుకొని రాత్రంతా తాగుతూ డ్యూటీ చేస్తున్నారు. ఈవిధంగా తాగిన టూటౌన్ కానిస్టేబుళ్లు ఆత్మకూరు బస్టాండ్‌లో ఇటీవల ప్రయాణీకులపై వీరంగం చేసిన విషయం పాఠకులకు

**దీనివల్లే నగరంలో అసాంఘిక సంఘటనలు**

విదితమే. తాగి డ్యూటీ చేయడం వల్లే నగరంలో దొంగతనాలు, అత్యాచారాలు, చివరికి చిన్న చిన్న గొడవలను సైతం గస్తీ తిరిగే పోలీసులు అరికట్టలేక పోతున్నారు.

# జగన్ కాలేజి మార్గదర్శనం!




ఎంసెట్ వ్రాసి ఇంజనీరింగ్ చేయాలని విద్యార్థులు ఆతృత పడుతుంటారు. కానీ ఆయా కోర్సులపై వారికి సరైన అవగాహన వుండదు. ఏ కోర్సు చేస్తే ఉపాధిఅవకాశాలు మెండుగా వుంటాయో తెలియక ఇబ్బందులు పడుతుం

**ఇంటర్ ఉత్తీర్ణత చదువులు విశ్లేషించారు**

టారు. అలాంటి ఇబ్బందులను తొలగించి, ఆయా కోర్సుల పట్ల అవగాహన కల్పించేందుకు జగన్స్ ఇంజనీరింగ్ కాలేజి నిర్వాహకులు మహేశ్వరి కళ్యాణ మండపంలో 12వ తేది అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య వక్తగా జెఎన్‌టియు అకడమిక్స్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ బి.ఉమామహేశ్వర్‌గౌడ్ హాజరై విద్యార్థులకు వివిధ కోర్సులు, వాటి వలన కలిగే ప్రయోజనాలను కూలంకషంగా వివరించారు. మంచి కోర్సులను ఎంపిక చేసుకోవడం ద్వారానే ఉద్యోగం, ఉపాధి లభిస్తుందన్నారు. ఎంసెట్ వ్రాసిన విద్యార్థులు వెబ్ కౌన్సిలింగ్‌పై అవగాహన కల్గి వుండాలన్నారు. గతంలో మూడు విభాగాలలో కౌన్సిలింగ్ జరిగేదని, నేడు వెబ్ కౌన్సిలింగ్ వచ్చిన తర్వాత మూడు వేల ఆప్షన్స్ వుంటున్నాయని, విద్యార్థులు కోర్సులను

తొరవ 14వ పేజీలో

## వ్యభిచారానికి అడ్డాగా పెద్దాసుపత్రి!

నెల్లూరులోని పెద్దాసుపత్రి సెక్స్ వర్కర్లకు నిలయంగా మారింది. నగరంలోని సినిమాహాళ్లు, బస్టాపుల వద్ద వుండే పోలీసులతో ఇబ్బంది కలుగుతోందని భావించిన కొందరు సెక్స్‌వర్కర్లు తమ వ్యాపారానికి పెద్దాసుపత్రిని అను




వైన చోటుగా ఎంచుకొన్నారు. ఏదో ఆసుపత్రిలో పనిబడినట్లు ఆరుబయట చెట్ల క్రింద వీరు కూర్చొనివుంటారు. వీరిని గూర్చిన సమాచారం తెలుసుకొన్న విటులు కార్లలో నేరుగా పెద్దాసుపత్రికి వచ్చి వీరిని ఎక్కించుక వెళ్తున్నారు. అయితే కొందరు బ్రోకర్లు వీరిని కేరళ యువతులని నమ్మించి మోసగిస్తున్నారు. సాయంత్రం ఏడుగంటలు దాటాక జారిణులకు పెద్దాసుపత్రి ప్రక్కనే ఏపుగా పెంచిన చెట్లు స్వర్గధామాలుగా మారాయి. ఈ వ్యవహారం మొత్తం ఆసుపత్రి సెక్యూ

తొరవ 14వ పేజీలో



# ఘనంగా గురుపూర్ణిమ ఉత్సవాలు!

**భక్తులతో కిటకిటలాడిన గాంధీనగర్ సాయిబాబా మందిరం**

శ్రీ షిర్డీ సాయినాథుని గురుపూర్ణిమ ఉత్సవాలు గాంధీనగర్‌లోని సాయిబాబా మందిరంలో ఘనంగా జరిగాయి. గురుపూర్ణిమ రోజైన 7వ తేది మంగళవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు 17వ తేది వరకు పదకొండు రోజులపాటు నిర్వహించబడ్డాయి. ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ముఖ్యంగా గురుపూర్ణిమ రోజున బాబా దర్శనం చేసుకొనేందుకు వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. మందిరంలో జరిగిన మహాన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, సహస్రనామ పూజల్లో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా ప్రఖ్యాత ఉపన్యాసకులు డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు గారిచే కో - ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీమద్రామాయణ సుందరకాండ ప్రవచనానికి నగరవాసులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. రామాయణం గురించి, అందులో పలువురి మనస్తత్వాలను, మంచి చెడులను విశ్లేషిస్తూ ఆయన చేసిన ఉపన్యాసాన్ని భక్తులు విని భక్తిపారవశ్యంలో ఓలలాడారు. తనదైన శైలిలో అలవోకగా శ్లోకాలను గానంచేస్తూ, వచన రూపంలో

తొరవ 14వ పేజీలో

# బ్లాక్‌లో వంట గ్యాస్!



ఇంటి వినియోగానికి అందజేసే గ్యాస్ నగరంలో ప్రక్కదోవ పడుతుంది. విచ్చలవిడిగా బ్లాక్‌మార్కెట్‌కు తరలిపోతుంది. రోడ్ల ప్రక్కన వుండే చిన్న చిన్న టిఫిన్ అంగళ్ల నుంచి పెద్ద పెద్ద హోటళ్ల వరకు గ్యాస్ సిలిండర్లనే వినియోగిస్తుండడంతో గ్యాస్ ఏజెన్సీల సిబ్బందికి చేతినిండా డబ్బులు. సాధారణంగా ఒకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసిన తర్వాత 21 రోజుల వరకు మరో సిలిండర్ బుక్ చేసుకోమని చెప్పే సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వ్యాపారులకు మాత్రం అధిక ధరలకు ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎన్ని సిలిండర్లు కావాలంటే అన్ని ఇస్తుండడంతో గృహ వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందక ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగంగా గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. టీ అంగళ్లు, టిఫిన్ సెంటర్లు, హోటళ్లలో ఇళ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్లు కనపడుతున్నాయి. వీటి పని పట్టాల్సిన పౌరసరఫరాల శాఖాధికారులు అవినీతి గడ్డికరుస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడంతో గ్యాస్ వాడకందారులు అవస్థలు పడాల్సి వస్తోంది. వహాబ్‌పేటలో గల ఒక గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్‌బుక్ చేయడానికి వెళ్లిన వినియోగదారులతో ఆ సిబ్బంది పెడసరంగా జవాబు చెప్పడం, ఎంతకూ ఫోన్ ఎత్తకపోవడం వంటివి చేస్తున్నారని, లేదంటే సిలిండర్ తేకుండానే డోర్‌లాక్ అంటున్నారని వినియోగదారులు వాపోతున్నారు. జ్వాలా ప్రకాష్ గారూ సిలిండర్ల బ్లాక్‌మార్కెట్‌ను అరికట్టండి సార్.

### సరిదిద్దండి జాయింట్ కలెక్టర్ గారు!



# బైకుల దొంగలంతా పెద్ద మనుషులేనా?

ఆర్టీఓ సిబ్బంది, ఏజెంట్లు, బైక్‌లు అమ్మేవారు కుమ్మక్కైతే ఎంత ఘరానా మోసానికి పాల్పడవచ్చో రుజువైంది. కోవూరుకు చెందిన పి.వి.ప్రసాద్‌కు ఎపి26 ఎల్ 0748 అనే నెంబరు గల హీరో హోండా వుంది. అతను ఫిబ్రవరి 7వ తేదిన లీలామహల్‌లో సినిమాకు వచ్చి బైక్ ఆపి టిక్కెట్ కొనేందుకు వెళ్లి వచ్చేటప్పటికి వాహనం దొంగిలించబడింది. పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్రసాద్ ఇష్టపడికొన్న బైక్ పోయిందని బాధపడసాగాడు. ఐదు నెలల తర్వాత జూలై 10వ తేదిన ఇంటికి పోస్టులో కవర్ వచ్చింది. దానిలో 'సి'బుక్ డూప్లికేట్‌ది వుండడంతో ఆశ్చర్యపోయాడు ప్రసాద్. దీనిపై ఆర్టోఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటు సుధాకర్‌ను సంప్రదించగా ఏజెంట్ రామ చంద్రారెడ్డి ద్వారా వచ్చిందని, ఆచారి వీధిలో గల మోహన్ కన్సల్టెన్సీ వారు డూప్లికేట్ 'సి' బుక్ కోసం దరఖాస్తు చేసుకొన్నారని చెప్పడంతో .తీగలాగితే డొంక కదిలినట్లు అసలు విషయం బయటపడింది. వాహన యజమాని ప్రసాద్ మోహన్ కన్సల్టెన్సీకి వచ్చేటప్పటికి అప్పటికే ఆర్టీఓ కార్యాలయం నుంచి సమాచారం అందుకొన్న మోహన్ ప్రసాద్‌తో కాళ్లబేరానికి వచ్చాడు. పొరపాటైపోయింది వదిలేయమని ప్రాధేయపడి అతని బైక్ తెప్పించాడు. అయితే దానికి వున్న నెంబర్ ప్లేటు మార్చి ఎపి 26 ఎల్ 0748 అని మార్చి వుంది. మీటర్ రీడింగ్ కూడా మార్చినట్లు గుర్తించారు. ఆ రోజు దొంగిలించబడిన ఈ బైక్‌ను మోహన్ కొనుక్కొని కలువాయిలోని రత్నయ్య కుమారుడు జి.సుమన్ కుమార్‌కు అమ్మాడట. అతను చేజర్ల మండలం నాగలేటూరు గ్రామంలో నివాసం వుంటున్నాడట. దీనికి కలువాయికి చెందిన మెకానిక్ మధ్యవర్తట. నకిలీ 'సి' బుక్‌లు, డూప్లికేట్ 'సి' బుక్‌లు సృష్టించి సెకండ్ హ్యాండ్ వాహనాల అమ్మకం దారులు చేస్తున్న మోసం బయటపడడంతో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు.

### సెకండ్ హ్యాండ్ వాహనాలమ్మే వారు చేయిస్తున్నారా?



డాక్టర్ సుధాకర్‌ను సన్మానిస్తున్న డాక్టర్ సి.ఎం.కె.రెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాసతేజ, రచయిత ఎండ్లూరి సుధాకర్ తదితరులు.

# డాక్టర్ సుధాకర్‌కు బిసి రాయ్ పురస్కారం!

విలక్షణ వైద్యుడు, నెల్లూరు పెద్దాసుపత్రిలో షుగర్‌వ్యాధి నిపుణుడు డాక్టర్ ఈదూరు సుధాకర్‌కు డాక్టర్స్ డేను పురస్కరించుకొని 12వ తేది డాక్టర్ బి.సి. రాయ్ పురస్కారాన్ని చెన్నైలో ప్రముఖ సర్జన్ డాక్టర్ సి.ఎం.కె.రెడ్డి అందించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాలులో నెల్లూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ ఈ అవార్డుల ప్రదానోత్సవాన్ని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా డాక్టర్ సి.ఎం.కె.రెడ్డి మాట్లాడుతూ ప్రజావైద్యం, పేదలకు అందుబాటులో వున్న ఐఎంఏ సీనియర్ డాక్టర్లకు బి.సి.రాయ్ పురస్కారాలు అందజేయడం తర్వాతి తరం డాక్టర్లకు స్ఫూర్తినిస్తుందన్నారు.

### అవార్డుకు అర్హుడు

డాక్టర్ సుధాకర్ అల్లూరు మండలంలోని సింగపేటలో పుట్టారు. కర్నూలు వైద్యకళాశాలలో పట్టా పుచ్చుకొన్న ఆయన నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో తొలుత పనిచేశారు. ఐదేళ్ల

తరువాయి 14వ పేజీలో

# ఎంటిఎంలలో దొంగనోట్లు!




ఈ బ్యాంకు ఎటిఎంలోనే దొంగనోట్లు బయటపడ్డాయి.

నకిలీ కరెన్సీ నోట్లు మార్చే ముఠా నెల్లూరును తన కేంద్రంగా ఎంచుకొంటున్నట్లుంది. ఈ ముఠా ఇందుకోసం వివిధ బ్యాంకుల్లో పనిచేసే సిబ్బందిని మచ్చిక చేసుకొని దొంగనోట్లు చలామణి చేస్తుందన్న అనుమానానికి ఆధారాలున్నట్టున్నాయి. నగరంలోని కొన్ని బ్యాంకుల ఎటిఎంలలో డబ్బులు డ్రా చేసుకొన్న వ్యక్తులకు నకిలీ ఐదు వందల రూపాయల నోట్లు వస్తున్నాయి. వీటిని తిరిగి బ్యాంకులకు పంపితే దొంగనోట్లని సిబ్బంది చింపడమో, గీతలు కొట్టి తిరిగి పంపడమో చేస్తున్నారు. కొందరు బ్యాంకు మేనేజర్లు ఎటిఎంలలో డ్రా చేసిన మొత్తాలకు తమకు సంబంధంలేదని బుకాయించను యత్నిస్తున్నారు. 11వ తేది ట్రంకు రోడ్డులోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు ఎటిఎంలో నగరంలోని ఓ పెట్రోల్ బంకులో మేనేజర్‌గా పనిచేసే వ్యక్తి 25వేల రూపాయలు డ్రా చేశారు. ఈ మొత్తంలో 15 వేలు ఇండస్ ఇండ్ బ్యాంకులో డిపాజిట్ చేయను వెళ్లాడు. అక్కడి సిబ్బంది 500 రూపాయల నోట్లలో పది నకిలీవని చెప్పడంతో హతాశుడయ్యాడు. ఈ విషయాన్ని హెచ్‌డిఎఫ్‌సి మేనేజర్ దృష్టికి బాధితుడు తీసుకెళ్తే తమ బ్యాం

### బుకాయిస్తున్న బ్యాంకు మేనేజర్లు.

తరువాయి 14వ పేజీలో

# 38వ డివిజన్‌లో కానరాని అభివృద్ధి!

మాజీ మేయర్ పులిమి శైలజ ప్రాతినిధ్యం వహించే 38వ డివిజన్‌లో సమస్యలు తాండవిస్తున్నాయి. ఈ డివిజన్ కార్పొరేటర్‌గా ఎన్నికైన తర్వాత పులిమి శైలజ మేయర్‌గా ఎన్నికైనారు. నగరంలోని అన్ని డివిజన్లకంటే ఈ డివిజన్ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించిన స్థానికులకు చివరకు నిరాశే మిగిలింది. ఈ డివిజన్‌లో త్రాగునీటి సమస్యతోపాటు డ్రైనేజి కాల్వలు, పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వాన్నంగా వున్నాయి. మునిసిపల్ కార్పొరేషన్ పాలకవర్గంలో కీలకపాత్ర పోషించిన మాజీ మేయర్ డివిజన్ అభివృద్ధి విషయంలో చాలా వెనుకబడిపోయారు. డివిజన్‌లో చేపట్టాల్సిన పనులను ప్రతిపాదించడం, ప్రతిపాదించిన పనులను మంజూరు చేయించి, ఇందుకు సంబంధించిన వాటికి నిధులు కేటాయించుకోవడంలో చాలా నిర్లక్ష్యం వహించారన్న విమర్శలు వున్నాయి. దాదాపు మూడున్నర సంవత్సరాల పాటు పులిమి శైలజ మేయర్‌గా వ్యవహరించారు. కాంగ్రెస్‌పార్టీ తరపున కార్పొరేటర్‌గా గెలుపొంది మేయర్ కుర్చీలో కూర్చొన్న రెండు సంవత్సరాల తర్వాత అధికార పక్షంతో తీవ్ర విబేధాలు ఏర్పడి చివరకు మేయర్ బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది.

కాంగ్రెస్‌పార్టీ నుంచి ప్రజారాజ్యం పార్టీలో చేరిన పులిమి శైలజ ఆ తర్వాత జరిగిన పరిణామాలతో తన పదవిని కాపాడుకొనేందుకే అధిక సమయం కేటాయించాల్సి వచ్చింది. కోర్టు వ్యవహారాలలో నిత్యం బిజీగా వున్న ఆమె డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పూర్తిగా విస్మరించారు. మేయర్ పదవి నుంచి వైదొలగిన తర్వాత కూడా డివిజన్ సమస్యలపై కొంతమేర దృష్టి సారించి పరిష్కరించేందుకు కృషి చేసి వుంటే బాగుండేది. ఈ డివిజన్ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుంచి ఏ రోజు కూడా డివిజన్‌లో పర్యటించిన సందర్భంలేదని స్థానికులు వ్యాఖ్యానించారు.

అన్ని డివిజన్లలో కంటే 38వ డివిజన్ అభివృద్ధి విషయంలో చాలా వెనుకబడిపోయింది. ఈ నేపథ్యంలో డివిజన్ సమస్యలు, చేసిన అభివృద్ధి పనులపై స్థానికులు వెల్లడించిన అభిప్రాయాలను దిగువనిస్తున్నాం.



దుస్థితిలో యడ్లవారివీధి.



పేరుకపోయిన చెత్తాచెదారం.

## కనీస సదుపాయాలు లేవు!

మా డివిజన్ అభివృద్ధి విషయంలో చాలా వెనుకబడి వుంది. కనీస సదుపాయాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నా పట్టించుకొనే దిక్కు లేకుండా పోయింది. కార్పొరేటర్‌గాని, మునిసి



పల్ కార్పొరేషన్ అధికారులు గాని ఎవరు కూడా సమస్యలు పరిష్కరించేందుకు చొరవ చూపడం లేదు. డ్రైనేజి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో మురికినీరు రోడ్లపైకి చేరి దుర్వాసన వస్తున్నది.

ప్రకాష్

## అభివృద్ధి జరగలేదు!

గడిచిన మూడున్నర సంవత్సరాల కాలంలో 38వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. కార్పొరేటర్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మా



డివిజన్ ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆశించినా చివరకు నిరాశే మిగిలింది. త్రాగునీటి సమస్య, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా వున్నాయి. సిమెంటు రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో రోడ్లు చాలా అధ్వాన్నంగా తయారయ్యాయి.

రవికుమార్

# నెల్లూరు నర్సింగ్ స్కూళ్లలో స్కాలర్‌షిప్పుల కుంభకోణం!

జిల్లా సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో స్కాలర్‌షిప్పుల మంజూరుకు సంబంధించిన రికార్డులను అవినీతి నిరోధకశాఖ అధికారుల పరిశీలించి వెళ్లారు. సాంఘిక సంక్షేమశాఖ నర్సింగ్ స్కూళ్లలో చదువుతున్న షెడ్యూల్డు కులాలకు చెందిన విద్యార్థినులకు మంజూరు చేసిన స్కాలర్‌షిప్పులలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకొన్న అవినీతి నిరోధక శాఖాధికారులు తనిఖీ చేశారు.

జిల్లావ్యాప్తంగా దాదాపు 50 నర్సింగ్‌స్కూళ్లున్నాయి. వీటిలో నర్సింగ్ శిక్షణ పొందుతున్న షెడ్యూల్డు కులాలకు చెందిన బాలికలకు సాంఘిక సంక్షేమశాఖ ఫీజులు, స్కాలర్‌షిప్పుల మంజూరు చేయడం జరుగుతుంది. కొన్ని నర్సింగ్ స్కూళ్ల ప్రతినిధులతో సాంఘిక సంక్షేమశాఖ సిబ్బంది కుమ్మక్కై స్కాలర్‌షిప్పుల కుంభకోణానికి పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. 2007-08, 2008-09 సంవత్సరాలకు సంబంధించి దాదాపు 25 లక్షలకు పైగా నిధులు దుర్వినియోగం జరిగినట్లు తెలుస్తుంది. నర్సింగ్ స్కూళ్లలో ప్రవేశం పొంది మధ్యలో వెళ్లిపోయిన వారికీ స్కాలర్‌షిప్పులు విడుదలయినట్లు సమాచారం.

ఈ నిధుల మంజూరులో కార్యాలయ సిబ్బంది హస్తం వున్నట్లు అవినీతి నిరోధకశాఖ అధికారులకు కొందరు ఫిర్యాదు చేయడంతో కార్యాలయానికి వచ్చి రికార్డులను పరిశీలించి కొన్ని వివరాలను నమోదు చేసుకొని వెళ్లారు. సాంఘిక సంక్షేమశాఖ పనితీరును పర్యవేక్షించే డిప్యూటి డైరెక్టర్‌కు సైతం స్కాలర్‌షిప్పుల కుంభకోణం విషయం తెలిసినప్పటికి ముడుపులు స్వీకరించి తెలిసీతెలియనట్లుగా వ్యవహరిస్తుందన్న విమర్శలు లేకపోలేదు. అవినీతి నిరోధకశాఖకు చెందిన ఒక సిఐ, ఇద్దరు ఎస్ఐలు సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయానికి వచ్చి దాదాపు రెండు గంటలకు పైగా తనిఖీలు నిర్వహించారు.




కుంభకోణంతో ప్రమేయం వున్న సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయం.

స్కాలర్‌షిప్పుల మంజూరు కోసం రాష్ట్రప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు విధిస్తున్నా సిబ్బంది ఏదోఒక మార్గంలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూనే వున్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు లేకపోవడం కారణంగా శిక్ష నుంచి అవినీతి ఘనులు సులభంగా తప్పించుకొంటున్నారు. శాఖాపరమైన చర్యలలో భాగంగా కొద్ది రోజులు సస్పెండ్ చేసి ఆ తర్వాత జిల్లాలోనే ఏదో ఒక ప్రాంతంలో తిరిగి వుద్యోగం ఇస్తుంది ప్రభుత్వం. ఇటువంటి చర్యల కారణంగా మిగిలిన అక్రమార్కులు భయం లేకుండా వ్యవహరిస్తూ, ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడుతూ వున్నారు.

షెడ్యూల్డు కులాల విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రతి సంవత్సరం కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేస్తుంది. అవినీతి అధికారులు, సిబ్బంది మూలంగా ప్రభుత్వ లక్ష్యం ఏ మాత్రం నెరవేరకుండాపోతున్నది. నిరుపేద విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్పులు ప్రక్కదారి పడుతున్నాయి. నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు వచ్చిన వెంటనే విచారణ చేపట్టే అధికారం కలిగిన డిప్యూటి డైరెక్టర్ అసలు

తరువాయి 14వ పేజీలో

# తెలుగులోనూ తడాఖా చూపిస్తా!



దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ఫ్యాక్టరీలో హీరోయిన్‌గా రూపు దిద్దుకొన్న నిషాకొఠారి ఏకంగా అక్కడ అరడజను చిత్రాల్లో నటించింది. కొన్నాళ్లు ఈమెకు గ్యాప్ ఇచ్చిన వర్మ నితిన్ హీరోగా తాజాగా తీసిన ద్విభాషాచిత్రం అడవిలో మళ్లీ అవకాశమిచ్చాడు. వర్మ స్కూల్‌లో కొద్ది రోజులు మిస్ అయిన నిషా కొఠారి మిగిలిన దర్శకుల బడిలో ఇమడలేక తిరిగి మళ్లీ వర్మ గూటికే చేరింది. ఇతర దర్శకులెవరూ తనని తెరపై వర్మ అంత అందంగా చూపించలేక పోయారంటున్న నిషా అడవిలో అవధులు లేని అందాల ప్రదర్శన చేసింది. ఈ చిత్రంలో తెలుగువారికి కూడా తన తడాఖా తెలుస్తుందంటుంది. ఒక్క మగాడు చిత్రంలో ఈమె అందాల ప్రదర్శనను తెలుగు ప్రేక్షకులు మెచ్చులేదన్న విషయం ఈ సుందరి మరచినట్లుంది.

# వాళ్లు మాట్లాడుకోవడం లేదు!



రమ్యకృష్ణ, త్రిష చాలా మంచి స్నేహితులు. కాని వీరిద్దరి మధ్య వ్యవహారం చెడిందనే వార్తలు వినవస్తున్నాయి. తన భర్త కృష్ణవంశీ దర్శకత్వంలో రూపొందుతున్న మహాత్మ సినిమాలో నటించమని త్రిషను కోరిందట రమ్యకృష్ణ. కానీ ఆ సినిమాలోని పాత్ర చెయ్యడం వల్ల తన ఇమేజ్ డామేజ్ అవుతుందని త్రిష భావించి ఊరుకొందట. దీనితో రమ్యకృష్ణకు కోపం వచ్చింది. దీంతో వీరిద్దరూ మాట్లాడుకోవడం లేదని ఫిల్మ్‌నగర్ వర్గాలు కోడై కూస్తున్నాయి.

# లక్ష్మీరాయ్‌కు లక్కీ ఛాన్స్!

కాంచనమాల కేబుల్ టీవి చిత్రంలో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయమై ఆ తర్వాత తెరమరుగైన లక్ష్మీరాయ్‌కు భలే ఛాన్సు చిక్కింది. హీరో రవితేజతో దర్శకుడు కృష్ణవంశీ తీస్తున్న చిత్రంలో లక్ష్మీరాయ్‌ను హీరోయిన్‌గా ఎంపిక చేశాడు. ఈ మధ్య భారత క్రికెట్ జట్టు కెప్టెన్ ధోనీ కోసం ఆస్ట్రేలియాకు కూడా లక్ష్మీ



రాయ్ వెళ్లివచ్చినట్లు వార్తలొచ్చాయి. ఈ నేపథ్యంలో లక్ష్మీరాయ్‌కు ప్రచారం కోసం ఛాన్స్ ఇచ్చాడా అనే అనుమానం కూడా కలుగుతుంది. ఈ చిత్రంలో లక్ష్మీరాయ్‌ది మెయిన్ హీరోయిన్ పాత్రనా? లేక సెకండ్ హీరోయిన్ అనే సందేహాలున్నాయి.

# రచనకు పెరిగిన ప్రేమికులు!



శార్యం, అందమైన అభిర్యం చిత్రాల్లో ఐటెం పాటల్లో నర్తించిన రచనా మౌర్యకు తెలుగులో అంత గుర్తింపులేదేమో కానీ, అంతర్జాతీయంగా భలే గిరాకీ వున్నట్లు ముంబాయిలో పుకార్లు చక్కర్లు చేస్తున్నాయి. విదేశాల్లో నృత్య ప్రదర్శనలు ఇవ్వడంలో తలపండిపోయిన రచనకు అభిమానులతోపాటు ప్రేమికులు ఎక్కువైపోయారట. ఆమె ఎక్కడకెళ్తే అక్కడ కొంత మంది యువకులు చేరి పెళ్లి చేసుకోమని తెగ బతిమాలుతుంటారట. యువకులే కాకుండా తల్లులు సైతం నీవే మా కోడలు కావాలని గొడవ పడుతున్నారట. పోకిరి యువకులు సైతం ఆమె ఫోన్ నెంబర్ సంపాదించి చిలిపి ఎస్ఎంఎస్‌లతో చంపేస్తున్నట్లు రచనా మౌర్య కూడా ధృవీకరించింది.

# ఇలియానా ఆరాటం!



హీరోయిన్ ఇలియానా తన చెల్లెల్ని చిత్రపరిశ్రమకు పరిచయం చేయడానికి తెగ ఆరాటపడిపోతూంది. ప్రముఖ హీరో, దర్శకుల కాంబినేషన్‌లో తన సోదరిని నటింపజేయాలనుకొంటుంది. తెలుగులో దర్శకుడు పూరీజగన్నాథ్ తన చెల్లెల్ని పరిచయం చేస్తే బాగుంటుందని భావించి ఏర్పాట్లు పూర్తిచేసినా ఈ సినిమా ఆలస్యమయ్యేటట్లుంది. అందుకని ముందుగా తమిళంలో తన చెల్లెల్ని పరిచయం చేయాలనుకొంటుంది. శింబు ఇలియానాను తన సినిమాలో నటించమని అడిగాడట. సినిమాలో వున్న సెకండ్ హీరోయిన్ పాత్రకు తన చెల్లెల్ని ఎంపికచేస్తే తాను నటిస్తానని చెప్పిందట. ఇలియానాపై వున్న మోజుతో శింబు ఆమె షరతులకు ఒప్పుకొన్నట్లు తెలిసింది.




# ఓ మోస్తరుగా గోపి గోపిక గోదావరి!



ప్రేమించు పెళ్లాడు, లేడీస్ టైలర్, సితార చిత్రాలు వంశీ దర్శక ప్రతిభకు తార్కాణంగా నిలుస్తాయి. గొప్ప కథకుడు, గోదావరి నది ప్రేమికుడైన వంశీ తన పాత చిత్రాల మాదిరి విజయవంతమైన చిత్రం కోసం తహతహలాడుతున్నాడు: ఈ తపనతో ఆనంది ఆర్ట్ క్రియేషన్ పతాకంపై ఆయన తీసిన చిత్రమే గోపి గోపిక గోదావరి. ఈ చిత్రంలో ప్రేమకథను ఆయన మూడు మలుపులు తిప్పినా దానిలో కొత్తదనం కనిపించలేదు. అయితే వంశీ మార్కు పాటలు, గోదావరి అందాలు, కొన్ని హాస్య సన్నివేశాలు ప్రేక్షకులను అలరిస్తాయి. వెన్నెల్లో గోదావరి ఇసుక తిన్నెలు చూపించను వంశీ, కెమెరామెన్ లోక్. పి గౌడ్‌తో చేసిన ప్రయోగం సఫలం కాలేదు. హీరో, హీరోయిన్లు గోపిగోపికల పరిచయం సెల్ ఫోన్‌లో తరచూ మాట్లాడుకోవడం ద్వారా జరుగుతుంది. మానసిక పరిస్థితి సరిలేని స్థితిలో గోపి తన పాత గొంతుతోనే మాట్లాడుతుంటే గోపిక కనిపెట్టలేకపోవడం కంటే దారుణం ఇంకొకటి లేదు. ఈ చిత్రంలో ముందు చెప్పుకోవాల్సింది పాటల గూర్చి. రామజోగయ్య శాస్త్రి, వంశీ కలసి వ్రాసిన పాటల్లో నువ్వెక్కడుంటే... నేనిక్కడుంటే పాట బ్రహ్మాండం. అయితే ఆడియో విన్నంతహాయిగా తెరపై వంశీ ఈ పాటను చిత్రీకరించలేకపోయాడు. లగిజిగి చరణంతో మొదలయ్యే పాటను చీప్ ఐటెం సాంగ్ చేసిపారేశాడు. ఐటెంపాపతో పదిపన్నెండేళ్ల పిల్లలు సైతం కలసి నృత్యం చేయడం అంత బాగాలేదు. పై రెండు పాటలకు సంగీత దర్శకుడు చక్రి, ఇళయరాజా పాత పాటలను కాపీచేశాడు. జాయ్... జాయ్ పాటలో చక్రి పాతచిత్రాల్లోని మ్యూజిక్ బీట్స్ వినిపిస్తాయి.

చిత్రకథలోనికి వెళ్తే ఎంబిబిఎస్ చదువుకొన్న గోపిక (కమలినీ ముఖర్జీ) గోదావరి తీరంలో వుండే పోలవరం గ్రామం కేంద్రంగా నడుస్తుండే ఫార్న్

**అల్లూరు రహీం**

కార్న్ మిషనరీ సంచార వైద్యశాలలో పని చేస్తుంటుంది. ఈ విషయం ఇంటర్నెట్‌లో తెలుసుకొన్న ఫారిన్ డాక్టర్ శ్యామ్ ప్రసాద్ (కళ్యాణ్) పోలవరం వస్తాడు. గోపికను అభినందిస్తాడు. శ్యామ్‌ప్రసాద్ బాబాయి సాంబమూర్తి (జీవా) గోపిక తల్లి వరలక్ష్మి(జయలలిత) దగ్గర శ్యామ్ ప్రసాద్, గోపికల పెళ్లి ప్రస్తావన తెస్తాడు. అయితే గోపిక జోక్యం చేసుకొని తనకిప్పుడే ఆ వుద్దేశ్యం లేదని కల్గినప్పుడు ఫోన్ చేస్తానని ఆయన నెంబర్ ఫీడ్ చేసుకొంటుంది. హైదరాబాద్‌లో వుండే గోపిక ప్రాణ మిత్రురాలు ఉమా తన సెల్‌ఫోన్‌ను ఎస్టీడి బూత్‌లో మరచి వెళ్లిపోతుంది. దాన్ని హైదరాబాద్‌లో స్వాతి ఆర్కెస్ట్రా నడుపుతుండే గోపి (వేణు)కు అది చిక్కుతుంది. ఓ రోజు గోపిక నుంచి వచ్చే ఫోన్‌ను గోపి రిసీవ్ చేసుకొంటాడు. ఈ సందర్భంగా గోపిక, గోపిని ఉమా ఫోన్ తీసుకెళ్లి ఆమెకు ఇవ్వమంటుంది. ఈలోగానే ఓ విషాదం చోటు చేసుకొంటుంది. ప్రేమికునితో చిన్న స్పర్థ రావడంతో ఆమె ఇంట్లో ఆత్మహత్య చేసుకొంటుంది. ఆమె అంత్యక్రియలు గోపి చేయడంతో గోపికకు అతనిపై మంచి అభిప్రాయం ఏర్పడుతుంది. అప్పటి నుంచి వారిద్దరు సెల్‌ఫోన్‌లో మాట్లాడుకొంటుంటారు. ఒకసారి వీరిద్దరు రైల్వేస్టేషన్‌లో కలవాలనుకొన్నా వీలు కాదు. దీంతో కొరియర్‌లో కానుకలు పంపుకొంటుంటారు. ప్రేమలో దెబ్బతిన్న గోపిక తల్లి ఖచ్చితంగా గోపితో మాట్లాడాలంటుంది. హైదరాబాద్ నుంచి రైలులో బయలుదేరిన గోపి మధ్యలో లాంచి ప్రయాణానికి రేవులో వుండగా దొంగ అతని బ్యాగ్ తీసుకెళ్తాడు. ఆ సమయంలోనే కొందరు రౌడీలు ఒకర్ని హత్య చేయబోగా గోపి అడ్డుకోగా వారు అతన్ని కొట్టి గోదావరిలో వేస్తారు. రైల్వేస్టేషన్‌కు వెళ్లిన గోపికకు గోపి కనపడడు. దీంతో ఆమె చాలా బాధపడుతుంది. విధి నిర్వహణలో భాగంగా ఫార్న్ కార్న్‌లో పోతుండే గోపికకు గోపి అచేతనంగా గోదావరిలో కనిపిస్తాడు. అతడిని లాంచీలోనికి తెచ్చి తలకు ఆపరేషన్ చేస్తుంది. దీంతో అతను పాత విషయాలు మరచిపోతాడు. అతను కోలుకొనేవరకు ఫార్న్‌కార్న్‌లో వుంచుకోమని మిషనరీ పెద్ద గోపికకు సలహాయిస్తాడు. అతనికి ప్రభు అని పేరు పెడతాడు. ప్రభు, గోపిక కుటుంబానికి బాగా దగ్గరవుతాడు. గోపి చనిపోయాడని తెలిసినందున డాక్టర్ శ్యామ్ ప్రసాద్‌ను పెళ్లి చేసుకోమంటాడు. ఆమె పెళ్లికి తాళిబొట్టు కొనను వెళ్లిన గోపిపై గతంలో రేవులో దాడిచేసిన వ్యక్తులే మళ్లీ దాడి చేయడంతో పాత విషయాలు గుర్తుకు వస్తాయి. గోపి... గోపిక ఒకటవ్వడంతో చిత్రం ముగుస్తుంది.

# ప్రక్కనే పెన్నా.. కానీ నీటికి కటకట!

**నెల్లూరు నగరంలోని ప్రజలు మంచినీటికై కటకటలాడవలసి వస్తుంది. ఏ ప్రాంతంలోనూ కార్పొరేషన్ కొళాయిల్లో 15 నిమిషాలకు మించి నీరు రావడం లేదు. పొదలకూరు రోడ్డు, మినీబైపాసెరోడ్డు ప్రాంతాల్లో పైపు లైన్ల లీకేజీలను వాటర్ వర్క్స్ సిబ్బంది అరికట్టలేకపోతున్నారు.**

నెల్లూరు నగరవాసులు మంచి నీటి కోసం కటకటలాడాల్సిన పరిస్థితి ఎదురౌతూనే వుంది. ప్రతి ఏడాది నీటి సమస్య తలెత్తుతున్నా దానిని నివారించేందుకు ఏ ఒక్క ప్రజాప్రతినిధి దృష్టి సారించకపోవడంతో గుక్కెడునీళ్ల కోసం ప్రజలు అల్లాడిపోతున్నారు. ఎండలు తీవ్రతరం కావడం, భూగర్భజలాలు అడుగంటడంతో పలు ప్రాంతాలలోని బావులు ఎండిపోయాయి. బోర్లకు నీరు అందని స్థితి. మంచినీటికోసం మునిసిపల్ కొళాయిలపై ఆధారపడాల్సి వస్తోంది. కొళాయిల్లోనూ నీటిరాక దైవాధీనంగా మారింది. వేళాపాళా లేకుండా నీటి సరఫరా జరగడంతో గంటల తరబడి మహిళలు నీళ్లకోసం ఎదురుచూడాల్సి వస్తోంది. నగరంలో ఏ మూల, ఏ సందు గొందుల్లో పరికించినా నీటి కోసం కొళాయిల వద్ద బారుల తీరిన మహిళలే కన్పడుతుంటారు. అసలే అంతంత మాత్రంగా వస్తున్న కొళాయి నీటికి లీకేజీల సమస్య మూలిగే నక్కపై తాటికాయపడ్డ చందంగా వుంది. పలు ప్రాంతాలలో పైపులైను లీకయి మంచి నీరు వృధాగా పోతున్నా ప్రజాప్రతినిధులుగాని, మునిసిపల్ అధికారులుగాని లీకేజీలను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోవడంతో 24గంటలు నీరు రోడ్లపై వృధాగా ప్రవహిస్తున్నది. దర్గా వద్ద, మినీబైపాస్ రోడ్డులోని భక్తవత్సల నగర్, మాగుంట లే అవుట్, తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఎదురుగా గల ప్రాంతాలలో నీటి సరఫరా జరిగే ప్రధాన పైపులైన్లు లీకయి ఉధృతంగా నీరు వృధాగా పోవడం ప్రజలందరూ గమనించి అయ్యయ్యో నీరు వృధా అవుతున్నది అని నెత్తి నోరు బాదుకొంటున్నా నిత్యం ఆయా ప్రాంతాలలో, మార్గాలలో తిరిగే శాసనసభ్యులు, మేయర్, మునిసిపల్ అధికారులకు మాత్రం కన్పించకపోవడం విడ్డూరంగా వుంది. ఆత్మకూరు బస్టాండు, సంతపేట, ట్రంకు రోడ్డు తదితర ప్రాంతాలలో డ్రైనేజీనీరు లీకేజీల కారణంగా మంచినీటి పైపుల్లో చేరి కలుషితమై ప్రజలు అంటురోగాల బారిన పడుతున్నా చర్యలు చేపట్టడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడంతో నగర ప్రజలు దాహార్తితో అల్లాడిపోవాల్సిన దుర్గతి పట్టింది. రోజురోజుకు ఎండలు తీవ్రమవడంతోపాటు నీటిసమస్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నది. అతివృష్టి, అనావృష్టి అన్నట్లు రెండు మూడు రోజులకు కొళాయిల్లో నీరు రాక, ట్యాంకర్లలో సరఫరా జరగక ప్రజలు అవస్థలు పడుతూ వాటర్ క్యాన్లను కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు అధికమవుతుంటే, మరో వైపు రాత్రి పగలు అన్న తేడా లేకుండా కొన్నిచోట్ల మెయిన్ పైపులైన్లు పగిలి నీరు వృధాగా నేలపాలు కావడం నగరంలో పలు ప్రాంతాలలో కనిపించే నిత్యసత్యం. ఇప్పటికైనా మునిసిపల్ పాలకులు నిద్ర మేల్కొని నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వతచర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాల్సివుంది.


పొదలకూరురోడ్డులో ఇటువంటి లీకేజీలు మామూలే.


పంపును కొట్టినా సరిగ్గారాని మునిసిపల్ నీళ్లు.

# సొంతింటి కల ఇండివ్యాలీతో సాకారం!

**నెల్లూరు పొదలకూరురోడ్డులో ఇండి వ్యాలీ పేరిట వేసిన లేఅవుట్ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరల్లో వుంది.**

ఎన్ని వ్యాపారాలు చేసినా, ఎంత ఉన్నత ఉద్యోగం చేసినా సొంత ఇంటిని నిర్మించుకోవాలని ప్రతిఒక్కరికి వుంటుంది. కానీ దానికి తగిన అనువైన ప్రదేశం దొరకడం కష్టం. అలాంటి వారి కోసం, వారి సొంత ఇంటి కలను సాకారం చేసుకొనేందుకు వీలుగా నెల్లూరు మినీబైపాస్ రోడ్డులోగల సరయు ఆటో నిర్వాహకులు పొదలకూరురోడ్డులో 'ఇండివ్యాలీ'ని ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో, కాలుష్యానికి దూరంగా నెల్లూరు నగరానికి అతి సమీపంలో వేసిన ఈ లే అవుట్ అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో వున్న వెంచర్‌గా పేరు తెచ్చు కుంటున్నది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతం మున్ముందు ముఖ్య కేంద్రంగా రూపుదిద్దుకోనుందనేందుకు ఈ ప్రాంతంలో ఏర్పాటవుతున్న వివిధ కళాశాలలు, గృహసముదాయలే నిదర్శనం. 24 గంటలు రవాణా సౌకర్యం గల ఈ మార్గంలో షుమారు 7వేల గృహాలతో వైఎస్ఆర్‌నగర్‌లో రాజీవ్ గృహ సముదాయం, జర్నలిస్టుకాలనీ, వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల, ఇందిరమ్మ గృహాలు ఏర్పడనున్నాయి. జివికెసంస్థ ఇంగ్లీష్ మీడియం కళాశాల, ఐటి పార్కు, ఐదవ నెంబర్ జాతీయ రహదారి నుంచి కృష్ణాపట్నం - ముంబాయిరోడ్డును కలుపుతూ ఔటర్‌రింగ్‌రోడ్డు ఏర్పడనున్న నేపథ్యంలో తమ కలలను సాకారం చేసుకొనేందుకు దగ్గరగా వుండే ఇండివ్యాలీ కచ్చితంగా తమకు అనుకూలమైన ప్రాంతంగా అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నారని నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు.



# విద్యారంగంపై పెనుప్రభావం!

**టెన్త్ పరీక్షలను రద్దు చేయాలని కేంద్రం, ఇంటర్‌బోర్డును రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నిర్ణయాలు విద్యారంగంలో చర్చనీయాంశమయ్యాయి.**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాపరంగా తీసుకొన్న రెండు కీలక నిర్ణయాలు చర్చనీయాంశమయ్యాయి. విద్యారంగ ప్రక్షాళన దిశగా తీసుకొన్న వైనప్పటికి విద్యార్థులు, విద్యారంగంపై ఇవి తీవ్ర ప్రభావాన్ని చూపనుండడంతో దీనిపై మేధావులు, విద్యారంగ నిపుణులు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. వీటిలో మొదటిది కేంద్ర మానవ వనరులశాఖమంత్రి కపిల్ సిబాల్ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను రద్దు చేస్తున్నామని ప్రకటించడం. ఈ పరీక్షలను విద్యార్థి ఇచ్ఛికానికి వదలివేస్తున్నామని, ఒకవేళ వారు కోరితే నిర్వహిస్తామని, వీటన్నింటిని ఒకే బోర్డు క్రింద తీసుకొని వస్తున్నట్లు చెప్పారాయన. ఇది దేశవ్యాప్తంగా, ముఖ్యంగా రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైంది. పదవతరగతి పబ్లిక్ పరీక్షలు రాష్ట్రంలో చదివే విద్యార్థులకు కీలకం కావడంతో ఈ నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, పలువురు విద్యావంతులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వ్యతిరేకిస్తున్నారు.

విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న మరో నిర్ణయం ఇంటర్ బోర్డును రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం, ఇప్పటివరకు ఇంటర్మీడియట్ విద్యకు ప్రత్యేక బోర్డు వుంది. దీనిని పలు రాష్ట్రాలలో అమలవుతున్న విధంగా 'ప్లస్‌టు' విధానంలా మార్చాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశం. దీనివల్ల విద్యారంగం కార్పొరేట్ రంగం చేతిలోకి వెళ్తుందని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ప్రాథమిక విద్యను ప్రైవేట్, కార్పొరేట్ రంగాలు తమ హస్తగతం చేసుకొని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్న నేపథ్యంలో ఈ విధానం వల్ల ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా ధ్వంసమయ్యే ప్రమాదముందని శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం, దాచూరి రామిరెడ్డిలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై లోతైన చర్చ జరగాలని, అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొన్న తర్వాతే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## 2009 నెల్లూరు సిటీ నియోజకవర్గ ఓట్ల వివరాలు

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 1 | సాలుచింతల | 767 | 208 | 178 | 338 |
| 2 | వెంకటేశ్వరపురం | 697 | 189 | 145 | 316 |
| 3 | వెంకటేశ్వరపురం | 159 | 29 | 49 | 69 |
| 4 | వెంకటేశ్వరపురం | 507 | 224 | 101 | 150 |
| 5 | జనార్ధనరెడ్డికాలనీ | 578 | 206 | 114 | 205 |
| 6 | జనార్ధనరెడ్డికాలనీ | 788 | 367 | 115 | 245 |
| 7 | వెంకటేశ్వరపురం | 833 | 260 | 139 | 374 |
| 8 | వెంకటేశ్వరపురం | 827 | 372 | 153 | 239 |
| 9 | వెంకటేశ్వరపురం | 791 | 379 | 121 | 227 |
| 10 | వెంకటేశ్వరపురం | 535 | 237 | 77 | 188 |
| 11 | రంగనాయకులపేట | 542 | 241 | 86 | 179 |
| 12 | రంగనాయకులపేట | 483 | 208 | 85 | 158 |
| 13 | రంగనాయకులపేట | 418 | 194 | 83 | 122 |
| 14 | రంగనాయకులపేట | 656 | 264 | 81 | 276 |
| 15 | రంగనాయకులపేట | 395 | 200 | 74 | 94 |
| 16 | రంగనాయకులపేట | 528 | 308 | 52 | 143 |
| 17 | రంగనాయకులపేట | 492 | 145 | 124 | 193 |
| 18 | రంగనాయకులపేట | 469 | 156 | 90 | 182 |
| 19 | రంగనాయకులపేట | 706 | 318 | 91 | 251 |
| 20 | రంగనాయకులపేట | 323 | 122 | 57 | 91 |
| 21 | కపాడిపాళెం | 532 | 337 | 82 | 95 |
| 22 | కపాడిపాళెం | 665 | 466 | 73 | 111 |
| 23 | సుబేదారుపేట | 608 | 245 | 149 | 161 |
| 24 | సుబేదారుపేట | 643 | 248 | 127 | 204 |
| 25 | సుబేదారుపేట | 592 | 181 | 146 | 209 |
| 26 | సెయింట్ జోసఫ్ స్కూలు | 726 | 453 | 110 | 128 |
| 27 | సెయింట్ జోసఫ్ స్కూలు | 841 | 557 | 114 | 141 |
| 28 | దోర్నాదుల వీధి | 719 | 214 | 217 | 236 |
| 29 | సంతపేట | 705 | 199 | 197 | 242 |
| 30 | సంతపేట | 508 | 155 | 128 | 202 |
| 31 | సంతపేట | 558 | 183 | 103 | 233 |
| 32 | సంతపేట | 986 | 213 | 234 | 475 |
| 33 | సంతపేట | 446 | 117 | 102 | 179 |
| 34 | సంతపేట బిఇడి కాలేజి | 763 | 155 | 148 | 387 |
| 35 | మోడల్ హైస్కూలు | 863 | 235 | 248 | 312 |
| 36 | మోడల్ హైస్కూలు | 700 | 188 | 202 | 254 |
| 37 | మోడల్ హైస్కూలు | 819 | 214 | 221 | 326 |
| 38 | మోడల్ హైస్కూలు | 730 | 168 | 242 | 283 |
| 39 | మోడల్ హైస్కూలు | 227 | 51 | 65 | 98 |
| 40 | డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ | 334 | 96 | 92 | 127 |
| 41 | డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ | 297 | 106 | 70 | 106 |
| 42 | డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ | 257 | 74 | 73 | 87 |
| 43 | డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆఫీస్ | 248 | 77 | 58 | 92 |
| 44 | కోటమిట్ట | 375 | 95 | 94 | 159 |
| 45 | కోటమిట్ట | 436 | 88 | 126 | 187 |
| 46 | కోటమిట్ట | 437 | 102 | 98 | 191 |
| 47 | కోటమిట్ట | 686 | 198 | 174 | 273 |
| 48 | కోటమిట్ట | 364 | 111 | 76 | 162 |
| 49 | కోటమిట్ట | 439 | 99 | 104 | 178 |
| 50 | జెండావీధి | 589 | 310 | 70 | 163 |
| 51 | జెండావీధి | 450 | 209 | 94 | 95 |
| 52 | జెండావీధి | 531 | 283 | 58 | 156 |
| 53 | జెండావీధి | 337 | 186 | 39 | 83 |
| 54 | జెండావీధి | 461 | 273 | 61 | 89 |
| 55 | జెండావీధి | 611 | 307 | 89 | 151 |
| 56 | జెండావీధి | 581 | 326 | 55 | 138 |

## 2009 నెల్లూరు సిటీ నియోజకవర్గ ఓట్ల వివరాలు

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 57 | జెండావీధి | 540 | 304 | 60 | 118 |
| 58 | జెండావీధి | 403 | 245 | 39 | 75 |
| 59 | జెండావీధి | 807 | 398 | 127 | 210 |
| 60 | బారకాస్ | 404 | 143 | 107 | 105 |
| 61 | బారకాస్ | 366 | 121 | 92 | 109 |
| 62 | బారకాస్ | 584 | 201 | 135 | 175 |
| 63 | ఆచారివీధి | 513 | 186 | 140 | 140 |
| 64 | ఆచారివీధి | 373 | 145 | 85 | 112 |
| 65 | మూలాపేట | 568 | 197 | 160 | 190 |
| 66 | మూలాపేట | 564 | 212 | 132 | 197 |
| 67 | మూలాపేట | 454 | 151 | 115 | 146 |
| 68 | మూలాపేట | 569 | 174 | 128 | 231 |
| 69 | మూలాపేట | 617 | 138 | 191 | 246 |
| 70 | మూలాపేట | 665 | 172 | 171 | 269 |
| 71 | మూలాపేట | 695 | 264 | 146 | 235 |
| 72 | మూలాపేట | 719 | 312 | 101 | 248 |
| 73 | మూలాపేట | 637 | 215 | 142 | 234 |
| 74 | మూలాపేట | 441 | 171 | 74 | 155 |
| 75 | మూలాపేట | 417 | 173 | 59 | 159 |
| 76 | మూలాపేట | 751 | 327 | 126 | 239 |
| 77 | మూలాపేట | 662 | 285 | 111 | 215 |
| 78 | మూలాపేట | 326 | 104 | 76 | 121 |
| 79 | మూలాపేట | 525 | 199 | 122 | 159 |
| 80 | మూలాపేట | 406 | 131 | 89 | 141 |
| 81 | మూలాపేట | 397 | 171 | 79 | 109 |
| 82 | మూలాపేట | 533 | 176 | 151 | 174 |
| 83 | మూలాపేట | 455 | 195 | 79 | 146 |
| 84 | మూలాపేట | 905 | 395 | 192 | 262 |
| 85 | మూలాపేట | 542 | 248 | 98 | 161 |
| 86 | వి.ఆర్. కాలేజి | 758 | 272 | 257 | 156 |
| 87 | వి.ఆర్. హైస్కూలు | 356 | 102 | 95 | 96 |
| 88 | వి.ఆర్. హైస్కూలు | 274 | 100 | 71 | 60 |
| 89 | వి.ఆర్. హైస్కూలు | 275 | 98 | 73 | 76 |
| 90 | వి.ఆర్. హైస్కూలు | 232 | 89 | 64 | 57 |
| 91 | వి.ఆర్. హైస్కూలు | 298 | 116 | 61 | 94 |
| 92 | తిప్పరాజువారివీధి | 550 | 169 | 159 | 165 |
| 93 | తిప్పరాజువారివీధి | 462 | 149 | 113 | 147 |
| 94 | తిప్పరాజువారివీధి | 489 | 166 | 119 | 170 |
| 95 | పుట్టాబలరామిరెడ్డిస్కూలు | 381 | 133 | 104 | 99 |
| 96 | పుట్టాబలరామిరెడ్డిస్కూలు | 450 | 139 | 125 | 134 |
| 97 | ఎవరెస్టు ఇ.మీ. స్కూలు | 301 | 109 | 67 | 89 |
| 98 | ఎవరెస్టు ఇ.మీ స్కూలు | 260 | 72 | 49 | 115 |
| 99 | నాగులమిట్ట | 363 | 140 | 97 | 93 |
| 100 | వ్యవసాయశాఖ ఆఫీసు | 416 | 117 | 96 | 179 |
| 101 | మైపాడురోడ్డు | 601 | 144 | 161 | 246 |
| 102 | మైపాడురోడ్డు | 454 | 108 | 110 | 198 |
| 103 | జకీర్ హుస్సేన్‌నగర్ | 345 | 119 | 87 | 104 |
| 104 | జకీర్ హుస్సేన్‌నగర్ | 641 | 228 | 167 | 214 |
| 105 | జకీర్ హుస్సేన్‌నగర్ | 751 | 242 | 212 | 261 |
| 106 | జకీర్ హుస్సేన్‌నగర్ | 581 | 213 | 140 | 198 |
| 107 | సత్యనారాయణపురం | 575 | 162 | 137 | 240 |
| 108 | జకీర్ హుస్సేన్‌నగర్ | 662 | 218 | 200 | 209 |
| 109 | జకీర్ హుస్సేన్‌నగర్ | 649 | 219 | 111 | 287 |
| 110 | జకీర్ హుస్సేన్‌నగర్ | 360 | 114 | 96 | 115 |
| 111 | మైపాడురోడ్డు | 844 | 298 | 248 | 251 |
| 112 | మైపాడురోడ్డు | 634 | 236 | 171 | 185 |

## 2009 నెల్లూరు సిటీ నియోజకవర్గ ఓట్ల వివరాలు

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 113 | మైపాడురోడ్డు | 422 | 147 | 129 | 115 |
| 114 | కిసాన్‌నగర్ | 861 | 270 | 262 | 264 |
| 115 | జాఫర్‌సాహెబ్ కాల్వకట్ట | 718 | 186 | 225 | 252 |
| 116 | జాఫర్‌సాహెబ్ కాల్వకట్ట | 899 | 219 | 246 | 314 |
| 117 | మైపాడురోడ్డు | 595 | 131 | 175 | 250 |
| 118 | మైపాడురోడ్డు | 378 | 116 | 77 | 159 |
| 119 | నవాబుపేట | 547 | 159 | 144 | 204 |
| 120 | నవాబుపేట | 533 | 178 | 115 | 193 |
| 121 | నవాబుపేట | 525 | 165 | 127 | 213 |
| 122 | నవాబుపేట | 593 | 190 | 156 | 228 |
| 123 | నవాబుపేట | 775 | 209 | 221 | 308 |
| 124 | నవాబుపేట | 970 | 267 | 242 | 382 |
| 125 | నవాబుపేట | 623 | 211 | 144 | 204 |
| 126 | నవాబుపేట | 547 | 160 | 144 | 210 |
| 127 | నవాబుపేట | 287 | 95 | 76 | 90 |
| 128 | నవాబుపేట | 912 | 299 | 218 | 336 |
| 129 | నవాబుపేట | 517 | 149 | 131 | 204 |
| 130 | నవాబుపేట | 380 | 80 | 201 | 78 |
| 131 | నవాబుపేట | 639 | 181 | 249 | 161 |
| 132 | నవాబుపేట | 530 | 154 | 150 | 196 |
| 133 | నవాబుపేట | 952 | 266 | 337 | 291 |
| 134 | నవాబుపేట | 739 | 203 | 236 | 233 |
| 135 | నవాబుపేట | 265 | 85 | 107 | 58 |
| 136 | నవాబుపేట | 665 | 197 | 193 | 217 |
| 137 | నవాబుపేట | 700 | 193 | 169 | 281 |
| 138 | నవాబుపేట | 544 | 161 | 143 | 195 |
| 139 | నవాబుపేట | 384 | 129 | 66 | 134 |
| 140 | నవాబుపేట | 632 | 196 | 162 | 230 |
| 141 | పప్పులవీధి | 453 | 124 | 122 | 160 |
| 142 | పప్పులవీధి | 582 | 160 | 155 | 192 |
| 143 | స్టోన్‌హౌస్‌పేట | 809 | 174 | 253 | 346 |
| 144 | నవాబుపేట | 605 | 149 | 142 | 222 |
| 145 | తడికలబజారు | 1314 | 362 | 396 | 509 |
| 146 | తడికలబజారు | 962 | 209 | 191 | 506 |
| 147 | తడికలబజారు | 948 | 212 | 180 | 479 |
| 148 | తడికలబజారు | 710 | 162 | 215 | 270 |
| 149 | తడికలబజారు | 683 | 169 | 211 | 238 |
| 150 | తడికలబజారు | 389 | 100 | 89 | 155 |
| 151 | తడికలబజారు | 266 | 71 | 51 | 127 |
| 152 | నవాబుపేట | 782 | 196 | 316 | 228 |
| 153 | నవాబుపేట | 762 | 173 | 292 | 229 |
| 154 | ఉస్మాన్‌సాహెబ్‌పేట | 229 | 60 | 48 | 108 |
| 155 | రాయపుపాళెం | 684 | 145 | 134 | 378 |
| 156 | సరస్వతీనగర్ | 555 | 119 | 184 | 214 |
| 157 | సరస్వతీనగర్ | 577 | 126 | 165 | 247 |
| 158 | సరస్వతీనగర్ | 462 | 115 | 155 | 175 |
| 159 | ఎన్.టి.ఆర్‌నగర్ | 557 | 147 | 167 | 206 |
| 160 | ఎన్.టి.ఆర్‌నగర్ | 522 | 141 | 144 | 211 |
| 161 | ఎన్.టి.ఆర్‌నగర్ | 602 | 155 | 164 | 256 |
| 162 | ఎ.సి. నగర్ | 762 | 263 | 219 | 225 |
| 163 | ఎ.సి. నగర్ | 207 | 66 | 59 | 67 |
| 164 | ఎ.సి. నగర్ | 409 | 143 | 89 | 146 |
| 165 | బాలాజీనగర్ | 765 | 238 | 235 | 221 |
| 166 | బాలాజీనగర్ | 630 | 221 | 160 | 188 |
| 167 | వేపదొరువు | 470 | 199 | 102 | 122 |
| 168 | వేపదొరువు | 361 | 149 | 101 | 84 |

తొరవ 14వ పేజీలో

